**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-11-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-11-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-11-19 | 2021-11-20 | 2021-11-21 | 2021-11-22 | 2021-11-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 72.0 | 16.0 | 30.0 | 30.0 | 20.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.0 | 29.0 | 30.0 | 29.4 | 29.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.9 | 22.0 | 22.0 | 22.2 | 22.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 95 | 95 | 92 | 90 | 94 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 51 | 51 | 54 | 53 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 12.0 | 10.0 | 10.0 | 10.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 20 | 10 | 20 | 10 | 30 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు నుంచి భారి వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 27-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 21-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

అధిక వర్షాలకు పొలాల్లో నిలిచి ఆరిన తర్వాత వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఇంకా కోతలు చేపట్టని వరిలో పంట ఒరిగిన చోట్ల గింజ మొలకెత్తకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనల పై పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • నారుమడులలో నీరు నిలిచిన చోట్ల రైతులు మురుగు నీరు బయటకు పోవుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. పొడి వాతావరణం వున్న చోట్ల పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 15 కిలోల యూరియ మరియు 15 కిలోల పోటాష్ ను వెధజల్లుకోవాలి. • వర్షాలు తగ్గిన తరువాత ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బండిజెం 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వేరుశనగ | • అనేక చోట్ల విస్తారంగా వర్షం కురిసినందున పక్వ దశకు వచ్చి ఇంకా కోత చేపట్టని రైతులు తప్పనిసరిగా మొలక రాక ముందే కోత చేపట్టి ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి. • అధికంగా కురిసిన వర్షాల దృష్ట్యా నేలలో తేమ ఎక్కువ వున్నప్పుడు వేరుశనగ విత్తడం వలన మొలక కుళ్ళు ఏర్పడి నష్టపోయే అవకాశం వుంది. కనుక రబీ వేరుశనగ విత్తుటకు డిసెంబర్ మొదటి పక్షం వరకు సమయం ఉన్నందున రైతులు పంట విత్తుటకు సరైన పరిస్థితులు వున్నప్పుడు విత్తుకొనవలెను. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| వంకాయలు | • అధిక వర్షాల వలన నీరు పారిన కూరగాయ పంటల పొలాల్లో వర్షం తగ్గిన తరువాత యూరియా మరియు పొటాష్ వేసుకోవాలి. • ప్రస్తుతం వంగలో వైరస్ తెగుళ్ళు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా వ్యాధి సోకిన మొక్కలను పీకివేసి ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి కలిపి వర్షం లేని రోజున పిచికారి చెయ్యాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
| --- | --- |
| సాధారణ సలహా | నారు మడులలో, ఇప్పుడే నాట్లు వేసిన మరియు ప్రధాన పొలాలలో అధిక వర్షం కురిసి నీరు నిల్వ వున్న చోట్ల వెంటనే ఆ నీటిని పొలం నుండి వెలుపలికి పంపేల చూడాలి. |